# QUESTION BANK FOR SUMMATIVE ASSESSSMENT – II TERM

## CLASS: X TELUGU (2nd LANGUAGE )

## విషయ సూచిక

### వాచకము

<u>పద్యభాగం</u>: 4. సుభాషితాలు :-- వివిధకవులు

5 .సందేశం :- తుమ్మల సీతారామ మూర్తి చౌదరి

6. ఓరుగల్లు :- పుట్టపర్తినారాయణాచార్యులు

9. స్ట్రీట్ చిల్డ్రన్ :- మహెజబీన్.

<u>గద్యభాగము</u> :- 6. రంగ స్థలంపై సమయ స్ఫూర్తి → స్థానం నరసింహారావు.

7. నా విషయం → సంగం లక్ష్మీభాయి.

9. అంబేద్కర్ వ్యక్తిత్వం → బోయి విజయ భారతి .

<u>ఉపవాచకము</u> : పేజీలు 34 – 75 వరకు బారిష్టరు పార్వతీశం ( 4, 5, 6, 7 భాగములు )

<u>వ్యాకరణము</u>:- 1. అపరిచిత గద్యభాగము

<u>2. సంధులు</u>:- గసడదవా దేశసంధి , రుగాగమ సంధి, ద్విరుక్తటకారాదేశసంధి, త్రికసంధి

<u>3.ఛందస్సు</u> :- మత్తేభము,శార్దూలము.

<u>4.అలంకారములు</u> :- ఉపమా ,అతిశయోక్తి , అర్థాంతరన్యాస , క్రమాలంకారము.

<u>5.జాతీయములు</u>

<u>6.సామెతలు</u>

<u>7.లేఖారచనము</u>

<u>8.వ్యాసములు</u>

## పద్యభాగం ( 4 మార్కులు ప్రశ్నలు )

**పాఠ్యాంశములు**

4. సుభాషితాలు (నీతి పద్యాలు) వివిధ కవులు

5. సందేశం (ఆధునికపద్యాలు) తుమ్మల సీతారామ మూర్తి చౌదరి

6. ఓరుగల్లు ( గేయకవిత ) పుట్టపర్తినారాయణాచార్యులు.

9. స్ట్రీట్ చిల్డ్రన్ (వచనకవిత ) మహెజబీన్

**పాఠ్యాంశములు** - 4. సుభాషితాలు (నీతిపద్యాలు) వివిధ కవులు ( 4 మార్కుల ప్రశ్నలు)

1. వివేకభ్రష్ట సంపాతాలు ఎట్లాఉంటాయి?
2. విడిచి పెట్టరాని వేవి?
3. సజ్జనుని స్వభావం ఎటు వంటిది?
4. బంధువులు మిత్రులెప్పుడౌతారు , శత్రువులెప్పుడౌతారు?
5. జీవికోటిలో సమాన ధర్మం ఏమిటి ?
6. ఉత్తముల సంపదలు ఎవరికోసం ?

**పాఠ్యాంశములు:-** 5. సందేశం ( ఆధునిక కవులు) తుమ్మల సీతారామ మూర్తి చౌదరి.

1. పరతంత్ర జీవనాన్ని ఎందుకు భరించలేరు ?
2. ముక్తి ఎలా లభిస్తుంది?
3. కన్నదీ విన్నదీ కాని కొత్త యుద్ధ పద్ధతి ఏమిటి?
4. జాతికి నవపర్వాలు ఎలా ఏర్పడతాయి?
5. మహాత్ముడు జాతి కిచ్చిన సందేశం ఏమిటి?

**పాఠ్యాంశములు** :-6. ఓరుగల్లు (గేయకవిత) పుట్టపర్తినారాయణాచార్యులు

( 4 మార్కుల ప్రశ్నలు)

1. రుద్రమ్మదేవి కదన రంగంలో శత్రువులను ఎట్లా ఎదిరించింది?
2. సోమశేఖరుడు చెప్పవలసిందేమిటి?
3. దేవగిరి రాజుకు కలిగిన పరాభవం ఎటువంటిది ?
4. ఓరుగల్లు గొప్పతనంఏమిటి ?

**పాఠ్యాంశములు** :-9. స్ట్రీట్ చిల్డ్రన్ (వచన కవిత) మహెజబీస్ ( 4 మార్కుల ప్రశ్నలు)

1. స్ట్రీట్ చిల్డ్రన్ బాల్యం ఎలా చేజారిపోయింది ?
2. జీవితంలో స్ట్రీట్ చిల్డ్రన్ పడుతున్నసంఘర్షణను వివరించండి?

## గద్యబాగము భాగం ( 4 మార్కులుప్రశ్నలు)

**పాఠ్యాంశములు** :- 6. రంగ స్థలంపై సమయ స్ఫూర్తి ( హాస్యరస ప్రధాన వ్యాసం )

స్థానం నరసింహారావు ( 4 మార్కుల ప్రశ్నలు)

1. హరిశ్చంద్ర నాటకంలోచోరగుడి హనుమంతరావు చూపిన సమయ స్ఫూర్తి ఎటు వంటిది?
2. కృష్ణతులాభారం నాటకం లో రసాభాసకు కారణం ఏమిటి?
3. రోషనారా నాటక ప్రదర్శనలో రసాభాసకు కారణం ఏమిటి?
4. రోషనారా నాటక ప్రదర్శనలో రసాభాస పరిస్థితిని స్థానం వారు ఎలా సరిదిద్దారు ?
5. కృష్ణతులాభారం నాటకం ప్రదర్శనలో ఏర్పడ్డ రసాభాస పరిస్థితిలో స్థానం నరసింహారావు చూపిన సమయ స్ఫూర్తి ఎటు వంటిది?

**పాఠ్యాంశములు** :- 7. నా విషయం (ఆత్మకధ) సంగం లక్ష్మీభాయి

1. . లక్ష్మీభాయిలో భావ విప్లవానికి ఊత మిచ్చిన విషయమేమిటి?
2. లక్ష్మీభాయి శారదా నికేతనం లోచేరడానికి ఏర్పడ్డ అడ్డంకి ఏమిటి ?
3. లక్ష్మీభాయి శారదా నికేతనం లో ఎలా చేరింది ?
4. లక్ష్మీభాయి అసలు పేరు ఏమిటి ? అదెలా మారింది?
5. తన తండ్రి చదువు కోని జ్ఞాని అని లక్ష్మీభాయికి ఎందుకనిపించింది ?

**పాఠ్యాంశములు**:- 9.అంబేద్కర్ వ్యక్తిత్వం (జీవితచరిత్ర) బోయి విజయ భారతి

1. అంబేద్కర్ ఆవేశపరత్వానికి, సంకల్ప బలానికి కారణా లేమిటి ?
2. అంబేద్కర్ జీవిత నిర్మాత లెవరు?
3. అంబేద్కర్ లోని పఠనాభిలాషను పుస్తక సేకరణాభిలాషను వివరించండి?
4. అంబేద్కర్ తన లక్ష్యాలలోఎలా కృతకృత్యుడయ్యాడు ?
5. అంబేద్కర్ గురువులెవరు ? వారి గురించి చెప్పండి?
6. “అంబేద్కర్” సమయానికి ఇచ్చిన ప్రాధాన్యం ఎటు వంటిది ?

ఛందస్సు :సిలబస్ (4 = 1x 4 ) శార్దూలము, మత్తేభము :

మత్తేభము :

“ ( 1ఎవరో మోక్షము నిచ్చువారలని మీకేలా వృథా భ్రాంతి ”మీ ;

ప్రశ్నలు :

. 1ఇది ఏ వృత్త పద్యానికి చెందినది ?

.2ఈ పద్య పాదమునందు ఎన్ని అక్షరములుండును ?

.3యతిమైత్రి ఎన్నో అక్షరము ?

.4ఇందులో ఏయే గణములు కలవు?

“ (2భళిరా మానవ నవ్యతస్ మహిస్ సంవాదంబు మీరంగగస్”

ప్రశ్నలు :

1. ఇందులో ఏయే గణములు ఉండును ?
2. పై పద్య పాదమునందు ఏది ప్రాసాక్షరము ?
3. ఇది ఏ వృత్త పద్యానికి చెందినది ?
4. యతిమైత్రి ఎన్నో అక్షరము?

“ (3 ఇది కల్పాంతము యిమ్మహోగ్ర సలిలంబేకార్ణవాకారమై ”

ప్రశ్నలు :

1. ఈ పద్యపాదమునందు ఎన్ని అక్షరములు ఉండును ?
2. ఇందు యతిస్థానం ఏది ?
3. పై పద్యపాదము ఈ వృత్తము లోనిది ?
4. ఇందులో ఏయే గణములు వచ్చును ?

4) “ సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముస్ చేదోయి సంధింపడే ”

ప్రశ్నలు :

1. పై పద్యపాదము ఈ వృత్త పద్యానికి చెందినది ?
2. యతిమైత్రి ఎన్నో అక్షరము ?
3. ఇందులో గల గణములు ఏవి ?
4. ఈ పద్యపాదములో ఎన్ని అక్షరములున్నాయి ?

శార్దూలము :

" ఆకాశమ్మది చీకటిల్లు శశి తారార్కావలుల్ మిణ్గురుల్ "

ప్రశ్నలు :

1. యతిమైత్రి ఎన్నో అక్షరం ?
2. పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?
3. ఇందులో గల గణములు ఏవి ?
4. పై పద్యపాదంలో ఎన్ని అక్షరములున్నాయి ?

" (2 స్వామి ద్రోహము చేసి " పేరొకని కొల్వన్ బోతినో కాక నే,

ప్రశ్నలు:

.1పై పద్య పాదంలో ప్రాసాక్షరమేది ?

.2పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

.3యతిమైత్రి ఎన్నో అక్షరం ?

.4ఇందులో గల గణములు ఏవి ?

" (3 ఆలుస్ బిడ్డలు తల్లిదండ్రులు ధనంబంచున్మహాబంధనం"

ప్రశ్నలు :

.1పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

.2పై పద్యపాదంలోని అక్షరాల సంఖ్య ?

.3ఇందులో గల గణములు ఏవి ?

.4యతిమైత్రి ఎన్నో అక్షరం ?

" .4 ఆకాశంబున నుండి శంభుని శిరం. 'సు , బందుండి శీతాద్రి ,

ప్రశ్నలు :

1. ఇందులో గల గణములు ఏవి ?
2. ఈ పాదంలో ప్రాసాక్షరము ఏది ?

.3పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది?

.4యతిమైత్రి ఎన్నో అక్షరం ?

అలంకారములు : సిలబస్ : 1. ఉపమాలంకారము 2. అతియోక్తి అలంకారము

3. అర్థాంతర న్యాసాలంకారము 4. క్రమాలంకారము ( 4 x 1 = 4 )

1. ఉపమాలంకారము :

ఉదాహరణ ప్రశ్నలు :

1. ఓ కృష్ణా ! నీ కీర్తి హంసవలె ఆకాశగంగలో మునుగుచూవున్నది .

2. ఈ మంటలు ప్రళయాగ్ని వోలె దిక్కులన్నీ కప్పి వేస్తున్నాయి.

3. మృత్యు భయంకరమైన అలలు శిశువుకి ఉయ్యాల లూపే తల్లివలె అర్థంలేని జోలపాటల్ని పాడుతున్నాయి .

4. చేనేతపనివాళ్ళు పని లేక, తిండి లేక , ఎలకల్లా మాడిపోతారు.

2. అతియోక్తి అలంకారము :

ఉదాహరణ ప్రశ్నలు :

1. ఆ నగరంలోని ఏనుగు గున్నల పైనెక్కి ఆకాశగంగలోని తామరలు అందుకొనవచ్చును .

2. అరుణాస్పద పురమునందలి వర్తకులు కుబేరునికైనను ధనసహాయము చేయగలరు.

3. ముంబై నగరము నందలి భవనములు ఆకాశము నంటు చున్నవి.

4.ఆహా ! ఆమె అందములో రంభను తలదన్నుచున్నది .

3. అర్థాంతర న్యాసాలంకారము :

ఉదాహరణ ప్రశ్నలు :

1. హనుమంతుడు సముద్రమును దాటెను.

మహాత్ములకు అసాధ్యము ఏమున్నది.

2. సజ్జన సాంగత్యము వలన శుభములు కలుగును .

పూలతో కూడిన దారమునకు పరిమళము వచ్చును కదా !

3. లక్ష్మి పరీక్షలలో విజయం సాధించింది .

పట్టుదల కల వారికి సాధ్యము కానిది లేదు కదా !

4. <u>క్రమాలంకారము</u> :

<u>ఉదాహరణ ప్రశ్నలు</u> :

1. లక్ష్మీ సరస్వతులు ధనమును, విద్యను ప్రసాదించెదురు

2. రామ లక్ష్మణులు  సీతా ఊర్మిళలను పరిణయమాడిరి.

3.అల్లసాని పెద్దన  , నంది తిమ్మన్న , పింగళి సూరనలు మను చరిత్ర ,

పారిజాతాపహరణము  , కళాపూర్ణోదయము అను కావ్యములను రచించిరి.

**<u>సంధులు</u> :** ( 4x 1 = 4 )

**సిలబస్ : గ స డ ద వాదేశ సంధి , రుగాగమ సంధి , ద్విరుక్తటకారాదేశ సంధి , త్రిక సంధి.**

**1. <u>గ స డ ద వాదేశ సంధి</u> :**

**1 వ సూత్రము : ప్రధమము మీది పరుషములకు గ స డ ద వ లు బహుళము గానగు .**

**ప్రశ్నలు :**

1. బహుళము అనగా నేమి ?
2. పరుషములు అనగా నేమి ?
3. ప్రధమావిభక్తి ప్రత్యయము లేవి ?
4. కచట తపలని ఏమని అందురు ?

**2 వ సూత్రము : ద్వంద్వంబునం బదంబుపై పరుషములకు గ స డ ద వ లగు.**

**ప్రశ్నలు :**

1. ద్వంద్వమనగా నేమి ?
2. వేటిని పరుషము లందురు ?
3. ' ఊరు వల్లెలు ' ---- పదమును విడదీయుము .

**3 వ సూత్రము : తెనుగుల మీద సాంస్కృతిక పరుషములకు గ స డ ద వ లు రావు .**

**ప్రశ్నలు :**

1. పరుషములు అనగా నేమి ?
2. వీడు చక్రపాణి -- ---- విడదీయుము .
3. సాంస్కృతిక పదములనగా నేమి ?

**4 వ సూత్రము : ఈ కార్యము కళలగు క్రియా పదముల మీద సహితము కానంబడియెడి .**

**ప్రశ్నలు :**

1. పై సూత్రములో ఈ కార్యము అనగా ఏ కార్యము ?
2. ఈ సూత్రము ఏ సంధికి సంబంధించినది .
3. కళలు అనగా నేమి ?
4. రారు గదా ---------- పదమును విడదీయుము .

**2. రుగాగమ సంధి :**

1 వ సూత్రము : “పేదాది  శబ్దంబులకు ఆలు శబ్దము పరంబగునపుడు కర్మధారయంబు నందు రుగాగమంబగు” .

ప్రశ్నలు :

1. పేదాది శబ్దములనగా నేమి ?

2. ఆలు --- ఈ శబ్దమునకు అర్థమేమి?

3. కర్మ ధారయము --- అనగా ఏమి ?

4.పేద + ఆలు --- సంధి చేయుము

2వ సూత్రము : “ కర్మధారయంబునందు తత్సమంబులకు ఆలు శబ్దము పరంబగునప్పుడు అత్వంబునకు ఉత్వంబును రుగాగమంబునగు ”

ప్రశ్నలు :

1 కర్మధారయమనగానేమి ?

2. తత్సమములనగా నేమి ?

3. రుగాగమము అనగా నేమి ?

4. ధీరురాలు  --------  విడదీసి వ్రాయుము .

3.  ద్విరుక్తటకారాదేశ సంధి ,

సూత్రము : “ కుఱు -  చిఱు – కడు – నడు – నిడు  శబ్దంబుల   ఱ – డ లకు అచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు” .

ప్రశ్నలు :

1. అచ్చు -  అనగా నేమి ?
2. ఆదేశమనగానేమి ?
3. ద్విరుక్తటకారమనగానేమి ?
4. చిట్టెలుక  -------- విడదీసి వ్రాయుము .

4. త్రిక సంధి :

సూత్రములు :

1. ఆ – ఈ - ఏ లు త్రికంబు నాబడు
2. త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబు గానగు
3. ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు ఆచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.

ప్రశ్నలు :

1. త్రికము అనగా నేమి ?
2. ద్విరుక్తము అనగా నేమి ?
3. అసంయుక్త హల్లు – అనగానేమి ?
4. అక్కన్య ----- విడదీసి వ్రాయుము .

సామెతలు (4 మార్కులు)

1.  మానవసేవయే మాధవసేవ

2. బూడిదలో పోసిన పన్నీరు

3. అడగనిదే అమ్మయినా పెట్టదు .

4.దూరపు కొండలు నునుపు .

5. ఆవు చేలో మేస్తే దూడగట్టున మేయునా ?

6. ఊరంతా ఒకదారి ఉలిపిరి కట్టెది మరొక దారి .

7. ఇంటికి జ్యేష్టాదేవి , పొరుగింటికి లక్ష్మీదేవి

8.ఆలస్యం అమృతం విషం

9.అతి వినయం ధూర్త లక్షణం

10. అంత్య నిష్ఠూరము కన్నా ఆది నిష్ఠూరము మేలు

11. చచ్చినవాడి కన్నులు చారడేసి

12.చంకన బిడ్డను పెట్టుకొని ఊరంతా వెదికినట్లు

13.చింత చచ్చినా పులుపు చావదు .

14. చూసి రమ్మంటే కాల్చివచ్చిన్నట్లు

15.చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు

16.చెవిటి వాని ముందు శంఖమూదినట్లు

17. తన్నుమాలిన ధర్మం మొదలు చెడ్డ బేరము కదా !

18.తాచెడ్డ కోతి వనమెల్ల చెరిచి నట్లు

19.తాను పట్టిన కుందేలుకి మూడేకాళ్ళు

20.తిన్న ఇంటి వాసాలు లెక్క బెట్టినట్లు

21. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు

22.దినదిన గండము నూరేళ్ళాయుష్షు

23.దీపముండగానే ఇల్లు చక్క బెట్టు కున్నట్లు

24.దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడు

25. దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్లు

26.నారు పోసిన వాడు నీరు పోయడా?

27. నిండు కుండ తొణకదు

28.నిప్పులేనిదే పొగరాదు

29. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది

30.పిచ్చుక మీద బ్రహ్మాస్త్రము

31. పిట్ట కొంచెము కూత ఘనము

32. పులిని చూచి నక్క వాత బెట్టుకున్నట్లు

33. పూవు పుట్టగానే పరిమళిస్తుంది

34.పెరటి చెట్టు మందుకు పనికిరాదు

35.పెద్దల మాట చద్దిమూట

36.మంత్రాలకు చింతకాయలు  రాలుతాయా!

37.ముంజేతి కంకణానికి అద్దమేల ?

38. శివుని అజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు.

39. సూర్యుని ముందు దివిటీ పట్టినట్లు

40. మొక్కై వంగనిదే ! మ్రానైవంగునా!

41.అడుసు ద్రొక్క నేల – కాలు కడుగ నేల

42.తాతకి దగ్గు నేర్పినట్లు

43.పిల్ల కాకి కేం తెలుసు ఉండేలు దెబ్బ

44.రాజుల సొమ్ము రాళ్ళ పాలు

45.విత్తు మంచిదైతే చెట్టు మంచిదవుతుంది

46.నేల విడిచిన సాము – తాళం విడిచిన పాట

47.మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగినూనె

48.లేడికి లేచిందే పరుగు

49. అందని ద్రాక్ష పండ్లు పుల్లన

50.అందితే జుట్టు అందకపోతే కాళ్ళు  .

51. అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినట్లు

52. ఆంజనేయుని ముందు కుప్పిగంతులా?

53. ఆడబోయిన తీర్థం ఎదురైనట్లు

54.ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు

55.చల్లకు వచ్చి ముంత దాచినట్లు

56.గోటితో పోయే దానికి గొడ్డలి ఎందుకు ?

57.గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు

58.గుడ్డెద్దు చేలో పడినట్లు

59.ఎద్దు ఈనిందంటే దూడను కట్టెయ్య మన్నట్లు .

60.గాలిలో దీపం పెట్టి దేవుడా నీదే భారమన్నట్లు .

61. కరవమంటే కప్పకు కోపం - విడవమంటే పాముకు కోపం

62.తమ్ముడు తనవాడైనా ధర్మం సరిగ్గా చెప్పాలి.

63.పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్లు .

64.కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు .

65. కోటి విద్యలు కూటి కొరకే !

66. కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లు

67.కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెరిచినట్లు

68.కుక్క కాటుకి చెప్పుదెబ్బ

69.కుక్క తోక వంకర

70.కాకి పిల్ల కాకికి ముద్దు

71. కాకిలా కలకాలం బ్రతికే కన్నా హంసలా ఆర్నెల్లు బ్రతికితే చాలు

72.కర్ర విరగదు పాము చావదు .

73. కందకు లేని దురద కత్తి పీట కెందుకు?

74.ఓడలు బండ్లు బండ్లు ఓడలు అవుతాయి .

75. ఏరు దాటి తెప్ప తగులు బెట్టినట్లు .

76. ఏనుగు చచ్చినా వెయ్యే ! బ్రతికినా వెయ్యే !

77.ఏ ఎండ కా గొడుగుపట్టు

78.ఎవరికి వారే యమునా తీరే !

79.ఎక్కడ వేసిన గొంగళి అక్కడే !

80. ఎంత చెట్టుకు అంత గాలి .

81.ఊళ్లో పెళ్ళికి కుక్కల హడావుడి

82. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు .

83.ఇంటిపేరు కస్తూరి . ఇంట్లో గబ్బిలాలకంపు

## <u>గద్యభాగము భాగం (2 మార్కులు ప్రశ్నలు)</u>

<u>పాఠ్యాంశములు</u>:- 6. రంగ స్థలంపై సమయ స్ఫూర్తి ( హాస్యరస ప్రధాన వ్యాసం )

7. నా విషయం (ఆత్మకథ)

9.అంబేద్కర్ వ్యక్తిత్వం (జీవిత చరిత్ర)

<u>పాఠ్యాంశములు</u>:- 6. రంగ స్థలంపై సమయ స్ఫూర్తి ( హాస్యరస ప్రధాన వ్యాసం)

స్థానం నరసింహారావు .

1. నాటక ప్రదర్శనలోనటుల కుండ వలసిన మెలకువలు ఎటు వంటివి ?
2. కృష్ణతులాభారం నాటకం లో రసాభాసకు కారణం ఏమిటి?
3. రోషనారా నాటక ప్రదర్శనలో రసాభాసకు కారణం ఏమిటి?
4. మీ నిజ జీవితం లో సమయ స్ఫూర్తి ప్రదర్శించిన సన్నివేశాన్ని తెలుపుము?

<u>పాఠ్యాంశములు</u>:- 7. నా విషయం (ఆత్మకథ) సంగం లక్ష్మీభాయి

1. జైల్లో కవర్లెప్పుడిస్తారా అని అందరూ ఎందుకు ఎదురు చూస్తారు ?
2. దేశమంతటా స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్నప్పుడు నైజాంలో ఎలా ఉండేది?
3. ఆ రోజుల్లో చిన్నతనంలోనే చాలా విషయాలు ఎలా తెలిసేవి?
4. లక్ష్మీబాయి తండ్రి ఎటు వంటివాడు ?
5. లక్ష్మీబాయి తండ్రి కున్న సందేహాలేమిటి ?
6. తన తండ్రి చదువు కోని జ్ఞాని అని లక్ష్మీభాయి కెందు కనిపించింది ?

<u>పాఠ్యాంశములు</u>:- 9.అంబేద్కర్ వ్యక్తిత్వం (జీవితచరిత్ర) బోయి విజయ భారతి

1. "అంబేద్కర్" సమయానికి ఇచ్చిన ప్రాధాన్యం ఎటు వంటిది ?
2. వక్తగా అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించండి ?
3. అంబేద్కర్ స్వభావాన్ని వివరించండి ?
4. అంబేద్కర్ గురువు లెవరు ?
5. అంబేద్కర్ ఆరాధ్య దేవత లెవ రు?
6. పుస్తక సేకరణలో అంబేద్కర్ అభిరుచికి ఒక ఉదాహరణ నివ్వండి ?
7. అంబేద్కర్ విద్యా కృషిని తెలుపండి?
8. అంబేద్కర్ ధ్యేయ మేమిటి ?

జాతీయములు :- 2. మార్కుల ప్రశ్నలు

గమనిక:- (అర్ధము , సొంత వాక్యము ) రెండును వ్రాయాలి ( 2 X 2 = 4)

1. **అందె వేసిన చేయి.**
2. **ఆణి ముత్యం**
3. **ఇల్లు పీకి  పందిరి వేయు**
4. **ఈగ వాలనివ్వ కుండా.**
5. **ఉడుతా భక్తి.**
6. **ఊరూరా.**
7. **ఎండకన్నెరుగని.**
8. **ఏ ఎండకా గొడుగు**
9. **ఒంటెద్దు పోకడ.**
10. **కన్నుల పండుగ**
11. **కాలికి బుద్ధి చెప్పు.**
12. **కీలు బొమ్మ.**
13. **కుక్కలు చింపిన విస్తరి.**
14. **కైంకర్యం చేయు.**
15. **గగ్గోలు పెట్టు.**
16. **గీటు రాయి.**
17. **గుడ్డిలో మెల్ల.**
18. **గొడ్డలి పెట్టు.**
19. **గోరంతలు కొండంతలు చేయి**
20. **చదువు సంధ్యలు.**
21. **చింతాకంత**
22. **చీటికిమాటికి.**
23. **చుక్కెదురు.**
24. **చేదోడువాదోడుగా.**
25. **తలమానికం.**
26. **తామరతంపరగా.**
27. **తేటతెల్లంచేయి.**

28.అల్లారు ముద్దుగా.

29.ఆబాలగోపాలము.

30. ఇసుక వేస్తే రాలనట్లు.

31.ఈసడించు.

32.ఉవ్విళ్ళూరు.

33.ఊగిసలాట.

34.ఎముకల లేనిచేయి.

35.ఏకు మేకుగుట.

36.ఒంటికాలుమీద  లేచుట.

37.కత్తిమీద సాము.

38.కాకతాళీయం.

39.కుందేటి కొమ్ము.

40.కూపస్థమండూకం.

41.కొంగ జపం.

42.గగన కుసుమం.

43.గుండె చెరువగు.

44.గొంతెమ్మ కోరికలు.

45.గోడమీద పిల్లివాటం.

46.చంద్రునికోనూలుపోగు.

47.చాపక్రింద నీరు.

48.చిలుక పలుకులు.

49.చుక్కల్లో చంద్రుడు.

50.చెవి నిల్లు కట్టుకొని.

51.తండోపతండాలుగా.

52.తలలోనినాలుక.

53.తూర్పారబట్టు.

54.తేనె పూసిన కత్తి.

55.తోకత్రొక్కిన త్రాచు.

56.నంగనాచి.

57.నాందిపలుకు.

58.నిమ్మకు నీరెత్తినట్లు.

59.నీళ్ళుగారిపోవు.

60.నేల ఈనినట్లు.

61.పట్టుగొమ్మ.

62.పుంఖానుపుంఖాలుగా.

63.పుణికిపుచ్చుకొను.

64.బూడిదలో పోసిన పన్నీరు.

65.భగీరథ ప్రయత్నం.

66.మచ్చు తునక.

67.మసిపూసి మారేడు కాయ చేయు.

68.మిన్నువిరిగిమీద పడు.

69.ముందడుగు వేయు.

70.ముందరి కాళ్ళకు బంధాలు వేయు.

71.మొసలికన్నీరు.

72.వెన్నతోపెట్టిన విద్య.

73.దొందూ దొందే.

74.నల్లేరుపై బండి నడక.

75.నడుంబిగించు.

76.నిప్పులు గ్రక్కు

77.నీళ్ళునములు.

78.నివురు గప్పిననిప్పు.

79.నూరిపోయు.

80.నేతి బీరకాయ.

81.తామరతంపర.

82.పక్కలోబల్లెం.

83.పానకంలో పుడక.

84.పుక్కిటిపురాణం

85.చిందర వందర.

86.పుస్తకాల పురుగు.

87.పెడచెవిని పెట్టు.

88.పప్పులో కాలు వేయు.

89.బెల్లంకొట్టిన రాయి.

90.భరత వాక్యం .

91.మంగళంపాడు.

92.మడమత్రిప్పవి.

93.మేకవన్నెపులి.

94.మాయనిమచ్చ.

95.మీనమేషాలు లెక్కించు.

96.ముక్కుపచ్చలారని.

97.మూడు పూవులు ఆరు కాయలు.

98.మూన్నాళ్ళ ముచ్చట.

99. యథాతథంగా.

100. స్వస్తి చెప్పు.

## పద్యభాగం (3. మార్కులు ప్రశ్నలు) సందర్భ సహిత వ్యాఖ్యలు

గమనిక :- పద్యభాగము నుండి రెండింటికి వ్రాయవలిసియుండును

(2 X 3 = 6 మార్కులుండును)

<u>పాఠ్యాంశములు</u> 4. సుభాషితాలు (నీతిపద్యాలు)

5. సందేశం (ఆధునిక పద్యం )

6. ఓరుగల్లు ( గేయ కవిత)

9. స్ట్రీట్ చిల్డ్రస్ (వచన కవిత)

<u>పాఠ్యాంశములు</u> 4. సుభాషితాలు (నీతిపద్యాలు) సందర్భ సహిత వ్యాఖ్యలు.

1. పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్ !
2. గాలియే పరిదోర వాత కేలిడుట బాగు !
3. కూడు తినెడి కాడ కులభేదమేలకో !
4. పెక్కువొట్ట కూటికిది వేషమయా !
5. అభ్రములు సస్యములస్ దినవు. !

<u>పాఠ్యాంశములు</u> :- 5. సందేశం (ఆధునిక పద్యం )

1. సంగరము సేయుడు త్రోయుడు మాతృ దుఃఖమున్.!
2. మిము నొంపస్ పుట్టిలేడెవ్వడుస్!
3. జగచ్చరిత్ర లో కన్నది గాని విన్నదియు గాని రణంబిది.!
4. నవ పర్వము లేర్పడు జాతి కత్తటిస్!

<u>పాఠ్యాంశములు</u> :- 6. ఓరుగల్లు ( గేయ కవిత)

1. విక్రమము వెడలినట్లు రూపెత్తి!
2. కాలమ్ములో వింత కనకాభిషేకమ్ము!
3. కరసాన బట్టినది ఖడ్గలతిక గూడ!
4. ఆ మహాత్ముని మించుటడుగుదమ్ముల బాద్య మర్పించి కదలరా!
5. ఆ చోట వర్షింపు మమర జన్మము నీది!

<u>పాఠ్యాంశములు</u> :- 9. స్ట్రీట్ చిల్డ్రస్ (వచన కవిత)

1. పాలు త్రాగాల్సిన బాల్యం పాలకవర్గ  వేటలో చేజారి పోయింది.!
2. ఎవరున్నారు అడగడానికి!
3. వాళ్లను చూస్తుంటే పురాతత్వ శాస్త్రవేత్తలు గుర్తుకు వస్తారు !
4. ఏ అమావాస్య వాళ్ళను వీధిపాలు చేసిందో!

## గద్యభాగం (3 మార్కులు ప్రశ్నలు) సందర్భ సహిత వ్యాఖ్యలు

గమనిక:- గద్యభాగము నుండి రెండింటికి వ్రాయవలిసియుండును

(2 X 3 = 6 మార్కులుండును)

<u>పాఠ్యాంశములు:</u> - 6. రంగ స్థలంపై సమయ స్ఫూర్తి( హాస్యరస ప్రధాన వ్యాసం )

7. నా విషయం (ఆత్మకథ)

9.అంబేద్కర్ వ్యక్తిత్వం (జీవిత చరిత్ర)

<u>పాఠ్యాంశములు:</u> - 6. రంగ స్థలంపై సమయ స్ఫూర్తి.

1. ధనుర్బాణ పాణినై నీచెంత నేనుంటిని గదా, నీకేల భయం ?
2. జనం ఘొల్లున నవ్వుతున్నారు!
3. ఇది మరొక రసాభాసం !
4. కాని రాక తప్పింది కాదు !
5. నృత్యంలో అతని కది తెలియ లేదు.!
6. ఏమిరా ! నీవు మగవాడివేనా ? ఔనా కాదా?

<u>పాఠ్యాంశములు:</u> - 7. నా విషయం .

1. పదేళ్లకే మాకెన్నో విషయాలు తెలిసేవి!
2. ఆయన సత్యకాలం వాడు. పరమ సాత్వికుడు!
3. నా జీవితంలో అది ఒక సువర్ణావకాశం!
4. ఆ పేరంటే నా కెంతో ఇష్టం ఇప్పటికీ!
5. ఈనాటికీ అనుకుంటాను. ఆయన చదువుకోని జ్ఞాని అని!

<u>పాఠ్యాంశములు:</u> - 9.అంబేద్కర్ వ్యక్తిత్వం.!

1. అంబేద్కర్ దృష్టిలో సమయమంటే విజ్ఞానం!
2. ఏ మనిషి ప్రేమకూ ద్వేషానికీ అతీతుడు కాదు!
3. ఆయన జీవితంలో విరామమూ విశ్రాంతి లేవు!
4. ఆయన సంపాదనలో చాల భాగం పుస్తకాలకే ఖర్చయ్యేది!
5. స్వయం కృషి, ఆత్మ విశ్వసం మానవుని మనుగడకు అత్యంతావశ్యకాలు!

## ఉపవాచకం – బారిష్టరు పార్వతీశం (5.మార్కుల ప్రశ్నలు)

## Pg.no- 34 to 75 – IV , V, VI and VII PARTS .

1. చెన్నపట్నం నుండి “ట్యూటికోరస్” రైలు ప్రయాణం పార్వతీశానికి పెద్ద మనిషికి జరిగిన సంభాషణను వివరించండి?
2. “ట్యూటికోరస్” నుండి ” “ కొలంబో ” కు చేసిన స్టీమరు ప్రయాణంలో పార్వతీశం ఏ విధంగా ప్రవర్తించాడు?
3. “కొలంబో ” నుండి పార్వతీశం తండ్రికి ఏమని ఉత్తరం రాసాడు?
4. మార్సెల్సులోని హోటలులో పార్వతీశం అనుభవాలేమిటి ?
5. మార్సెల్సు సూయాజుకాలువల మధ్య స్టీమరు ప్రయాణంలో పార్వతీశం అనుభవాలేమిటి ?
6. పార్వతీశం చెన్నపట్నంలో కొన్న టోపీతో పడ్డ ఇబ్బందు లేమిటి ?
7. “ తామస్ కుక్ కంపెనీ ” వారు పార్వతీశానికి కల్పించిన సదుపాయాలేవో తెల్పండి?
8. పార్వతీశం రైలు ప్రయాణంలోని ఒక హాస్య స్ఫోరక సన్నివేశాన్ని వివరించండి?
9. మొగల్తూరులో పార్వతీశం వస్త్ర ధారణకు మధ్యగల భేదాలేవి ?
10. హోటల్లో భోజనం చేసే సమయంలో పాటించవలసిన కనీస మర్యాద లేవో ఈ నవల ఆధారంగా తెల్పండి. ?
11. పార్వతీశం దృష్టిలో లక్ష్మీ ప్రసన్నత వల్ల కలిగే లాభాలేవి?
12. మన దేశం పరిస్థితులను ఏ విధంగా బాగు పరచాలని పార్వతీశం అనుకొన్నాడు?
13. భారతీయ సంస్కృతికి – పాశ్చాత్య సంస్కృతికి గల సామ్య భేదాలేవి?
14. “బారిష్టరు పార్వతీశం ” నవలలోని హాస్యాన్ని గురించి వ్రాయండి?
15. పార్వతీశం వ్యక్తిత్వ మెట్టిది ?

పద్యభాగం (8. మార్కులు ప్రశ్నలు) ప్రతిపదార్థం

**పాఠ్యాంశములు**:- 4. సుభాషితాలు (నీతిపద్యాలు) వివిధకవులు

5.సందేశం ( ఆధునిక కవులు )

## 4. సుభాషితాలు (నీతిపద్యాలు)

1. ఆకాశంబున నుండి శంభుని శిరం, బందుండి శీతాద్రి, సు
   శ్లోకంబైన హిమాద్రి నుండి భువి,భూలోకంబునందుండి యఖ
   స్తోకాంభోధి, పయోధి నుండి పవనాంధోలోకమున్ చేరే గం
   గా కూలంకష ,పెక్కుభంగులు వివేకభ్రష్ట సంపాతముల్.
2 ఉరుతర పర్వతాగ్రమున నుండి దృఢంబగు ఱాతిమీద స
   త్వరముగ త్రెళ్ళి కాయము హతంబుగ చేయుట మేలు, గాలి మే
   పరిదొర వాత కేలిడుట బాగు , హుతాశన మధ్య పాతమున్.
   వరమగు, చారు శీల గుణ వర్జన మర్హము కాదు చూడగన్.
3. పలుమఱు సజ్జనుండు ప్రియభాషలె పల్కు, కఠోర వాక్యముల్
   పలుకడొకానొకప్పుడవి పల్కిన్ కీడునుకాదు, నిక్కమే
   చలువకు వచ్చి మేఘుడొక జాడను తా వడగండ్లు రాల్చినన్
   శిలలగు నోటు వేగిరమె శీతల నీరము గాక? భాస్కరా !
4. బలయుతుడైన వేళ నిజబంధుడు తోడ్పడు గాని యాతడే
   బలము తొలంగెనేని తన పాలిటి శత్రువ దెట్లు పూర్ణుడై
   జ్వలనుడు కానగాల్చు తఱి సఖ్యము జూపును వాయుదేవుడా
   బలియుడు సూక్ష్మ దీపమగు పట్టున నార్పదె గాలి భాస్కరా!
5. ఎక్కడి మంత్ర తంత్రముల పెక్కడి చక్రము లేడ పాచికల్,
   ఎక్కడి జ్యోతిష్యంబులవి యెక్కడి హేతువు లేడ ప్రశ్నముల్
   తక్కిడి గాకపూర్వకృత ధర్మ సుకర్మమె నిశ్చయంబు పో
   పెక్కురు పొట్ట కూటికిది వేషమయా శరభాంకలింగమా.
6. తమ యుదకంబులన్నదులు ద్రావవు స్వీయఫలంబులెల్ల వృ
   క్షములు భుజింప వభ్రములు సస్యములందిన వట్టుగా మహో
   త్తమ పురుషార్జితం బయిన ద్రవ్య మహర్నిశమున్ బరోప కా
   రమునకె యౌను సుమ్ము రఘురామ దయా హృదయా శుభోదయా!

5.సందేశం ( ఆధునిక కవులు )

1. ఈ పరతంత్ర జీవనము నెట్లు భరింతురు విశ్వ మెల్ల ను
   ద్దీ పితమై స్వతంత్రత కతీవ కృషిం దలదాల్చి మానరే
   ఖా పరిపుష్ట మయ్యె ద్రిజగంబుల గెల్చిన వారి బిడ్డలీ
   యాపద నుందురా సమయ మైనది లెండిక భారత ప్రజల్!
2. ఎవరో మోక్షము నిచ్చువారలని మీకేలా వృధా భ్రాంతి ; మీ
   వ్యసాయంబ గడించి పెట్టవలె మీ వాల్లభ్యముస్; మీన మే
   ష వివాదంబుల కాలమేగె సమరోత్సాహమ్మునం బేర్చి మీ
   భవముల్ ధన్యము జేసికొండు మిము నొంపస్ బుట్టి లేడెవ్వడుస్.
3. అన్నువులేదు కుట్రలను , నక్కఱ లేదు కటారు, లీటెలుస్
   బన్నుట లేదు , శాత్రవుల ప్రాణము దీయుటలేదు , నెత్తురుస్
   జున్ను విధాన బట్టి తెగ జుట్టుట లేదు ; జగచ్చరిత్రలో
   గన్నది గాని విన్నదియు గాని రణంబిది విక్రమింపుడీ !

## లేఖారచన (8. మార్కులు ప్రశ్నలు)

1. క్రింద సూచించిన పేరు, చిరునామాతో విషయాన్ని వివరిస్తూ లేఖను వ్రాయండి. విశాఖపట్నం , మురళీనగర్లో నివసించుచున్న సిద్ధార్థ, విజయవాడలోని చైతన్య కళాశాలలో చదువుతున్న తన అన్నయ్యకు తన పుట్టిన రోజుకు రమ్మని ఆహ్వానిస్తూ వ్రాస్తున్నట్లు ఒక లేఖ వ్రాయుము.

2. హైదరాబాద్ లో బంజార హిల్సులో నివసిస్తున్న రాహుల్ అనే విద్యార్థి ఉగ్రవాదం వల్ల దేశానికి సంభవిస్తున్న నష్టాలను వివరిస్తూ , ఉగ్రవాద సమస్యను పరిష్కంచమని కోరుతూ దేశ ప్రధానికి వ్రాస్తున్నట్లు ఒకలేఖను వ్రాయండి.

3. విశాఖపట్నంలోని అక్కయ్యపాలెం నివసించుచున్న వివేక్ అనే విద్యార్థి కుంభకోణాలతో అధోగతి పాలవుతున్న దేశాభివృద్ధిని గూర్చి ఆవేదన చెందుతూ వాటిని పరిష్కరించే పైనాన్ని గూర్చి రాష్ట్రపతికి వ్రాస్తున్నట్లు ఒక లేఖ వ్రాయండి.

4. రాజమండ్రి లో ఇన్నీసు పేటలో నివసించుచున్న ప్రదీప్ అనే విద్యార్థి తన ప్రాంతంలో పెరిగి పోతున్న పారిశుద్ధ్య సమస్యను వివరిస్తూ దాన్ని పరిష్కరించమని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రికి వ్రాస్తున్నట్లు ఒక లేఖను వ్రాయండి.

5. వరంగల్లు లో భారతీయ విద్యాభవన్ లో చదువుతున్న శ్రీరామ్ అనే విద్యార్థి తన పాఠశాలలో జరుపుకొన్న స్వాతంత్ర్యదినోత్సవమును వివరిస్తూ విశాఖపట్నం లోని గోపాలపట్నంలో నివసించుచున్న నరేంద్ర అనే తన మిత్రునికి వ్రాస్తున్నట్లు ఒకలేఖ వ్రాయండి.

6. విశాఖపట్నంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న పరశురామ్ అనే విద్యార్థి తన పాఠశాలలో గురుపూజా మహోత్సవమును వివరిస్తూ హైదరాబాదు శారదా నికేతన్ లో చదువుతున్న తన మిత్రుడు నవీన్ కి ఒకలేఖ వ్రాయండి .

7. విశాఖపట్నం శ్రీ ప్రకాష్ విద్యానికేతస్ లో హాస్టలులో ఉంటూ చదువుతున్న భారతి అనే విద్యార్థి హైదరాబాద్ లో దిల్ సుఖ్ నగర్ లో నివసించుచున్న తన తండ్రి గారికి పదవ తరగతి పరీక్ష ఫీజు కట్టుటకై డబ్బు పంపించమని కోరుతూ వ్రాస్తున్నట్లు ఒక లేఖ వ్రాయుము .

8. హైదరాబాద్ లోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న రమేష్ అనే విధ్యార్ధి తాము జరిపిన విజ్ఞానయాత్ర విషయాలను వివరిస్తూ విశాఖపట్నం లోని తన మిత్రుడు గంగాధర్ కు వ్రాస్తున్నట్లు ఒక లేఖ వ్రాయండి.

## వ్యాసరూప ప్రశ్నలు ( 10 మార్కులు ప్రశ్నలు )

క్రిందివాటిలో ఒక దాని గురించి రెండు వందల పదాలకు మించకుండా వ్యాసమును వ్రాయండి.

1. అవినీతి – నిర్మూలించవలసిన బాధ్యత .
2. నేనే ప్రధాన మంత్రి నయితే
3. నీకు నచ్చిన కవి
4. ఆర్థిక మాంద్యం – ప్రపంచదేశాల బాధ్యత.
5. విద్యార్థులు – సంఘసేవ.
6. విద్యార్థులు – క్రమశిక్షణ
7. విద్యార్థులు – రాజకీయములు.
8. వన్య ప్రాణి సంరక్షణ.
9. విజ్ఞాన యాత్రలు
10. వినోద యాత్రలు.
11. జాతీయ సమైక్యత
12. పుస్తక పఠనం - ఆవశ్యకత.
13. వాతావరణ కాలుష్యం.
14. మహిళాభ్యుదయం.
15. దేశ భాషలందు తెలుగు లెస్స.
16. మాతృభాషలో విద్యాబోధన - ఆవశ్యకత. .
17. విశ్వశాంతి.
18. ఉగ్రవాదం – నిర్మూలనలో ప్రభుత్వబాధ్యత.
19. నీకు నచ్చిన దేశ నాయుకుడు.
20. వ్యాయామం – క్రీడలు.

## అపరిచిత గద్యాంశములు. ( 6 x 2 = 12 మార్కులు )

**1.క్రింది గద్యాంశాన్ని చదివి దిగువనీయబడిన సమాధానాల్లో సరియైనదానిని ఎన్నుకొని వ్రాయండి**

**వీరభద్రారెడ్డికి అంకితంగా కాశీఖండం రచించిన శ్రీనాధుడు పోతనకు సమకాలికుడు . శ్రీనాధుడు కాశీఖండం, భీమఖండం అనేకపురాణాలను తెనిగించినా , వానిని స్వతంత్రించి ప్రబంధాలవలె తెనిగించాడు. భీమఖండం గోదావరి తీరదేశ దివ్యవైభవ వర్ణనా గ్రంధమని చెప్పవచ్చును. కాశీఖండం ప్రౌఢాంధ్ర కవితా పరిజ్ఞానానికి చదువదగిన ప్రబంధం శివరాత్రి మాహాత్మ్యం అనే గ్రంధాన్ని కూడా శ్రీనాధుడే రచించాడు. శ్రీనాధునకు ప్రౌఢరీతి మీద ప్రీతి ఎక్కువ . ఆయన హరవిలాసం రచించి తిప్పయ్య శెట్టికి అంకితమిచ్చాడు. కవి సార్వభౌముడిగా ప్రసిద్ధి చెందిన శ్రీ నాధుడు 15వ శతాబ్దికి చెందినవాడు.**

**ప్రశ్నలు:-**

**1. శ్రీ నాధుడు రచించిన గ్రంధాలేవి ?**

**2. శ్రీ నాధుడు ఎవరి సమకాలికుడు ?**

**3. శ్రీ నాధుడు తన హరవిలాసం కావ్యాన్ని ఎవరికి అంకితమిచ్చాడు ?**

**4. శ్రీ నాధుడుకి గల బిరుదు ఏది ?**

**5. శ్రీ నాధుడు ఏ కాలం లోని వాడు ?**

**6. (1). ''ప్రీతి'' అన్న పదానికి అర్థము వ్రాయుము.**

**(2). " ప్రసిద్ధి" అనే పదానికి వ్యతిరేక పదం వ్రాయుము.**

అపరిచిత గద్యాంశములు. ( 6 x 2 = 12 మార్కులు )

పాటలీ పుత్రం సుమారు వెయ్యేళ్ళ పాటు మగధ రాజ్యానికి రాజధానిగా వర్ధిల్లింది మహానగరం గాను, సుందరమైన నగరం గాను ప్రఖ్యాతి చెందింది. అదియే ఈనాటి బీహార్ లోని పాట్నా

క్రీ. పూ. 493 లో బింబిసారుని తరువాత రాజ్యాధికారానికి వచ్చిన అజాతశత్రుడు ఈనగర నిర్మాణానికి నాంది పలికాడు. ఒకచిన్న కోటను కట్టడానికి పాటలీ గ్రామం అని పేరుపెట్టాడు. గంగా, సోన నదుల సంగమ ప్రాంతంలో పాటలీ గ్రామం ఉండటం వల్ల దానికి ప్రాముఖ్యం వచ్చింది. ఆ రోజులలో నదులే రవాణాకు, రాకపోకలకు, జనసాంద్రతకు ఆలవాలంగా ఉండేవి తరువాత మౌర్యుల కాలంలో పాటలీపుత్రం పేరుతో మహానగరంగా అభివృద్ధి చెందింది. మౌర్యులనండి గుప్తుల వరకు మగధరాజ్యానికి రాజధానిగా విలసిల్లింది.

కథా సరిత్సాగరం అనే గ్రందంలోని అంశాలను బట్టి ఆ నాటి పాటలీపుత్రం పుష్పాలకు, సాంస్కృతికి, విజ్ఞ్యానానికి, సంపదలకు లాలితకళలకు నిలయమని చెప్పవచ్చును.

ఆశోకునికాలంలో ఈనగరమెంతో అభివృద్ధి చెందింది. రాజమందిరాలు ,స్తూపాలుఎన్నో నిర్మిపబడినవి. ఈనగరంలోని సౌధాలు ప్రపంచంలోని అతి సుందరమైన రాజు గృహల కన్నా మిన్నగా ఉన్నాయిని అన్నాడు. “పాహిమాస్ “ అనే చైనాయాత్రికుడు మన దేశంలోని ఆనాటి ప్రఖ్యాత పట్టణాలైన వైశాలి, ఉజ్జయిని , వారణాశి లకంటే పాటలీ పుత్రం గొప్పగా ఉండేది.

అందువల్లే ప్రపంచనగరాలన్నిటికీ పాటలీపుత్రం మహారాణి వంటిది అనిపేరు పొందింది. ఈనగరఅవశేషాల్ని ఇంగ్లీషు పురాతత్వ శాస్త్రజ్ఞులు స్ఫూనర్ , వాదల్ లి త్రవ్వి వెలికితీసారు.

ప్రశ్నలు:- 1. కథా సరిత్సాగరంలో పాటలీ పుత్రం వేటకి నిలయమని చెప్పబడింది ?

2. పాటలీ పుత్ర నగర నిర్మాణానికి నాంది పలికిన రాజెవరు ?

3. పాటలీ పుత్ర నగర అవశేషాల్ని వెలికి తీసిన పురాతత్వ శాస్త్రజ్ఞులు ఎవరు ?

4. పాటలీ పుత్ర ఏయే నదుల సంగమ ప్రాంతంలో ఉంది ?

5. పాటలీ పుత్ర ఏ నగరాల కంటే గొప్పగాఉండేది?

6. (1). “ నాంది” అనే పదానికి అర్ధాన్ని తెలపండి ?

(2). “ప్రఖ్యాతి” అనే పదానికి పర్యాయ పదం వ్రాయండి ?

అపరిచిత గద్యాంశములు. ( 6 x 2 = 12 మార్కులు )

ఆధునికకాలపు కవిత్వం అంతటి ముందటికన్నా ఎక్కువ మంది చదువుతున్నారు. దానివల్ల కవిత్వంలో సరళత ఒక అవసరమైన గుణంగా ప్రవేశంచింది. భాష కూడా సామాన్య వ్యవహారానికి కొంత సన్నిహితమయిమది. కవిత్వంలో పాండిత్య ప్రకర్షకన్నా భావప్రకటనకే ప్రాధాన్యం పెరిగింది.

కావ్య వస్తువు విషయంలో కూడా మార్పులు వచ్చాయి. అతీత శక్తుల ప్రస్తావన తగ్గింది . సమకాలక సమాజ చిత్రకా స్పష్టంగా కన్పిస్తుంది. వర్ణాశ్రమ ధర్మాల నిరసన తోలికాలపు నవ్యకవిత్వంలో ఎక్కవ కన్పిస్తుంది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా (కవిత్వంలో) నవ్యకవులు భావించారు. అంగంగా వర్ణనపోయింది. జాతీయతాభావం, స్వదేశీ రాష్ట్ర సంస్కృతుల మీద ప్రేమ స్వాతంత్ర్యోధ్యమంలో భాగంగా చోటుసు కున్నాయి ఈ మార్పులన్నిటినీ ఆధునిక కవిత్వం ప్రతి బింబంచింది.

నవ్యకవిత్వం, భావ కవిత్వం అనే ఈ రెండు మాటలు చాలా వరకు సమానార్ధకాలయిన , వీటిమధ్య ఉండే భేదాన్ని గుర్తించటం అవసరం. ఆధునిక కవిత్వంలోవచ్చిన అన్ని రకాల మార్పుల్ని సూచించడానికి నవ్యకవిత్వం అనే మాటవాడతారు. అందులో కొంతభాగాన్ని మాత్రమెభావకవిత్వం అంటారు

ప్రశ్నలు:- 1.నవ్యకవులు స్త్రీ ని ఎలా భావించారు ?

2. ఆదునిక కవిత్వం సరళత అనే గుణం ప్రవేశించడానికి కారణ మేమిటి ?

3. స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా సాహిత్యంలో చోటుచేసుకున్న అంశాలేవి?

4. నవ్యకవిత్వం భావ కవిత్వం ఈ రెండింటికి మధ్యగల భేదమేమిటి?

5. ఆధునిక కవిత్వం లో దేనికి ప్రాధాన్యత పెరిగింది?

6. (1).“ నవ్యము” అర్ధము వ్రాయుము?

(2).” కవిత్వం” వికృతి పదము వ్రాయుము.

## అపరిచిత గద్యాంశములు. ( 6 x 2 = 12 మార్కులు )

బహుముఖప్రజ్ఞాశాలి , సంస్కృతాంధ్ర ప్రాకృతాది భాషావేత్త అయిన శ్రీనాధుడు తన పాండిత్య ప్రకర్ష చేత ఆనాటి ఆంధ్రరాజ్యనేతల అభిమానమును తేలికగా చూరగొనినాడు. అనేక గ్రంధ రచనలు గావించి ఇహపర సాధనములను అందినాడు. " చిన్నారి పొన్నారి చిరుత కూకటినాడు" గ్రంధ రచనకు పూనుకొని వృద్ధాప్యదశవరకు దానిని కొనసాగించినాడు. ప్రౌఢవయసులో రచించిన శృంగార నైషధకావ్యము సంస్కృతంలో శ్రీహర్ష విరచిత నైషధకావ్యమునకు అనువాదము.

శివభక్తి పరాయణుడైన శ్రీనాధుడు శివరాత్రి మాహాత్మ్యము. కాశీఖండము , భీమ ఖండము, హరవిలాసముల లోనూ అనేక కథలు ఆధారంగా చేసుకుని శివభక్తినీ, శివ మాహాత్మ్యము వర్ణించినాడు. గౌడడింఢిమభట్టును వాదములో ఓడించి ప్రౌఢదేవరాయలచేత ముత్యాలశాలలో కనకాభిషేకమును చేయించుకొని కవి సార్వభౌమ బిరుదమును గ్రహించినాడు. భోగలాలసకు అలవాటుపడిన శ్రీ నాధుని శరీరము ఓడ్రరాజులకాలములో అనేక కష్టములకులోనైనాడు. కలము పట్టవలసినచేతితో హలము పట్ట వలసి వచ్చినది. ఓఢ్రరాజులు తెలుగు కవులను ఆదరించువారుకాకపోవుటవల్ల నడిరోడ్డుపై శ్రీనాధుని భుజస్కంధములపై నల్లరాయి ఎక్కినది. భూలోకములోఉండస్ కష్టమనుచు "దివిజ కవివరు గుండియల్ డిగ్గురనగ '' అమరపురికి చేరినాడు.

ప్రశ్నలు:-

1. శ్రీనాధుడు ఏయే భాషలలోదిట్ట? రాజులచే అభిమానింపబడుటకు కారణమేమి?
2. శృంగార నైషధ కావ్యము దేనికి అనువాదం? దానిని అతడు ఏ వయస్సులో రచించెను?
3. శ్రీనాధుడు ఏయే కావ్యములలో శివ మాహాత్మ్యమును వర్ణించెను ?
4. కనకాభిషేకమునకు శ్రీనాధుడు ఎందుకు అర్హుడైనాడు ?
5. వృద్ధాప్యంలో శ్రీనాధుడు అనుభవించిన కష్టములేవి ? ఆ కష్టాలకు కారణమేమి?
6. (1)."హలము'' ఈ పదానికి అర్థాన్ని వ్రాయండి ?
   (2).''రాజు '' ఈ పదానికి రెండు పర్యాయపదములను వ్రాయుము .

## అపరిచిత గద్యాంశములు. ( 6 x 2 = 12 మార్కులు )

గురజాడ అప్పారావుగారు కవితా వస్తువులో భాషలో , భావంలో వ్యక్తీకరణలో క్రొత్తపోకడలు పోయారు' .గిడుగు రామమూర్తిగారు వ్యావహారిక భాషోద్యమానికి బాసటగా నిలిచి తాను తన రచనల్ని వ్యావహారిక భాషలో కొనసాగించారు. ప్రజాస్వామ్య యుగంలో ప్రజలకు కావలసింది, కవులు ప్రబోధించవలసింది దేశభక్తే నని తన '' దేశభక్తి '' కవితలో చాటిచెప్పారు.

సాంఘిక దురాచారాల్ని ఖండించడానికి సాహిత్యాన్నివినియోగిస్తు తగిన కథావస్తువులకు రూప కల్పన చేసిన ఘనత అప్పారాగారికే దక్కుతుంది. బాల్య, వృద్ధవివాహల దురాచారఖండనం కవితావస్తువుగా వీరు'' పుత్తడిబొమ్మ పూర్ణమ్మ '' రచించారు. వార వనితా వ్యవస్థకు వ్యతిరేకంగా, వితంతు వివాహలకు ప్రోత్సాహకరంగా తీర్చిదిద్దిన కథా సంవిధానం కలది. '' కన్యాశుల్కం'' నాటిక ''కథానిక'' నూతన ప్రక్రియకు గురజాడే ఆద్యుడు . తెలుగులో మొట్ట మొదటి కథానిక ''దిద్దుబాటు'' వీరిదే! ''ముత్యాలసరాలు '' అన్న ఛందస్సును సృష్టించిన మహకవి గురజాడ అప్పారావుగారు . క్రొత్త పాతల మేలు కలయికగా ప్రాచీన ఆధునిక సాహిత్యాలకు వారధి లాగా నిలిచిన యుగకర్త గురజాడ. కవిత్వం - కళలు ప్రజల కోసమేనని ఆయన చాటి చెప్పారు. తేలిక మాటలు, అవికూడ చక్కటితెలుగుపదాలు . ఆయన కవితలో కనిపిస్తాయి. అయితే భావాలూ ఆలోచింపచేసేవిగా లోతుగా ఉంటాయి. శ్రీ శ్రీ అన్నట్లు ఆది కాలంలో తిక్కన, మధ్య కాలంలో వేమన ఆధునిక కాలంలో గురజాడ మహకవులు. ''ఆధునిక సాహిత్యానికి అడుగుజాడ గురజాడ. ''

ప్రశ్నలు:- 1. గురజాడ కవితల్లో భాష, భావాలు ఎలా ఉంటాయి ?

2. గురజాడ గురించి శ్రీ శ్రీ ఏమన్నారు ?

౩. సాంఘిక దురాచారాలను ఖండిస్తూ ఆయన చేసిన రచన లేవీ ?

4. దేశ భక్తి గేయం ద్వారా వీరు చాటిన దేమి ?

5. తెలుగులో మొదటి కథానిక ఏది ? కర్త ఎవరు ?

6. (1) అడుగు - నానార్థాలు వ్రాయండి.

(2). ''కవిత '' కి వికృతి పదం వ్రాయండి .